విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, మే 2023

పేదల పెన్నిధి కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి

నేడు సీపీఐ కార్యాలయంలో రాకెట్ల నారాయణరెడ్డి 29వ వర్ధంతి

విశాలాంధ్ర-ఉరవకొండ: పోరాటం ఆయన పంథా.. అన్యాయాన్ని ప్రశ్నించడం ఆయన నైజం.. రైతుల కష్టాల్లో పాల్పంచుకుంటూ.. నిరుపేదలకు అండగా నిలిచి భూస్వాములగుండెల్లో నిద్రపోయిన రాకెట్ల నారాయణరెడ్డి త్యాగం చిరస్మరణీయం. విద్యార్థి నేతగా..వామపక్ష పార్టీ నాయకునిగా పాలకులపై రాజీలేని పోరాటం చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. భూస్వాముల కుట్రకు బలై నేటికి 29 సంవత్సరాలు గడిచినా 'అనంత' మదిలో ఆయన ఇప్పటికీ సజీవం ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన నారాయణరెడ్డి తన జీవితాంతం పేదల సంక్షేమం, సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి కృషి చేశారు. 1945 - 49 సంవత్సరాల్లో విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పని చేశారు. 1950 నుంచి అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరింపజేశారు. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాలు జరిగాయి. అనంతర కాలంలో కమ్యూనిస్టు రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఈ క్రమంలోనే కర్నూలు జిల్లా ఆదోని దగ్గరలోని బసాపురం గ్రామానికి చెందిన లలితమ్మతో నారాయణరెడ్డి వివాహం జరిగింది. ఆమె కూడా నారాయణరెడ్డి ఉద్యమానికి సహకరించడంతో పోరాటమే తన పంథాగా మార్చుకున్నారు. 1963లో అధిక శిస్తు నిర్మూలన కోసం జరిగిన సత్యాగ్రహంలో పాల్గొని అరెస్ట్ అయ్యారు. గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి, పాఠశాల, వసతిగృహాన్ని పోరాడి సాధించారు. అలాగే రాకెట్ల చుట్టుపక్కల సుమారు 15 గ్రామాల్లో పెత్తందార్ల దౌర్జన్యాలను ఎదురొడ్డి పోరాడారు. ముఖ్యంగా దౌర్జన్యంతో బోర్లు పూడ్చడం, అక్రమంగా వివిధ చెట్లు నరికివేత, అక్రమంగా కల్లు గీయించే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. పార్టీపై నిషేధం విధించిన రోజుల్లో ప్రభుత్వం అరెస్ట్ చేయగా.. చాలాకాలం జైల్లో గడిపారు. రాకెట్ల సింగిల్ విండో ప్రెసిడెంటుగా పనిచేసిన నారాయణ రెడ్డి రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఉరవకొండ తాలూకా సీపీఐ కార్యదర్శిగా చాలా ఏళ్లు పని చేశారు. కౌకుంట్లలో మిగులు భూములను పంపిణీ చేయాలన్న డిమాండ్తో పోరాటం ప్రారంభించారు. చల్లపల్లి జమీందార్లపై జరిగిన భూపోరాటం తర్వాత అతిపెద్ద భూపోరాటం కౌకుంట్లలో జరిగింది. ఈ ఉద్యమంలో నారాయణరెడ్డితో పాటు చంద్రరాజేశ్వరరావు, నల్లమల గిరిప్రసాద్, ఆంజనేయ శాస్త్రి, నీలం రాజశేఖరరెడ్డి, వీకే ఆదినారాయణరెడ్డి, సదాశివన్ పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి స్పందించిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కౌకుంట్లలో 1,200 ఎకరాల భూమిని స్వయంగా 'భూ సమారాధన' పేరుతో పేదలకు పంపిణీ చేశారు. అప్పటి సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు దాసరి నాగభూషణం, కొరటాల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ పోరాటం జిల్లాలో కమ్యూనిస్టుల ప్రతిష్టను మరింతగా పెంచింది. నారాయణరెడ్డి చేస్తున్న పోరాటాలతో ఓ వైపు పేదల మద్దతు పెరుగుతుండగా.. మరోవైపు భూస్వాముల ఆక్రోశం కూడా పెరిగింది వ్యవసాయాన్ని పక్కన పెట్టిన నారాయణరెడ్డి పూర్తిగా పార్టీ పనిలో నిమగ్నమయ్యారు తన పిల్లలను పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడంతోపాటు వారు రాష్ట్ర స్థాయికి ఎదిగేలా చేశారు. అన్యాయం ఎక్కడ జరిగిన వాలిపోవడం తన జీవిత విధానంగా మార్చుకున్నారు. భూస్వాములు ఆయన్ని ప్రత్యక్షంగా ఎదుర్కోలేక దొంగ దెబ్బ తీయాలి అనుకున్నారు ఈ క్రమంలోనే 1995 సంవత్సరం మే 24న నారాయణరెడ్డితో పాటు ఆయన కుమారుడు రవీంద్రనాథ్ రెడ్డిని హత మార్చారు. భౌతికంగా హత్య చేసిన పోరాటాల ద్వారా నారాయణరెడ్డి సాధించిన ఫలితాలు ప్రజలు పొందుతున్న కాలం వారి గుండెల్లో జీవించే ఉంటారు.

నేడు సీపీఐ కార్యాలయంలో వర్ధంతి

ఉరవకొండ సీపీఐ కార్యాలయంలో శుక్రవారం నారాయణ రెడ్డి 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు, నారాయణరెడ్డి అభిమానులు,సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

కర్ణాటకలో భారీ వర్షాలు.. జలకళ సంతరించుకున్న బీటీపీ జలాశయం

విశాలాంధ్ర-రాయదుర్గం: గుమ్మగట్ట మండలంలోని బీటీపీ ప్రాజెక్టు జలాశయానికి కర్ణాటకలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా వేదవతి, హగరి నదిలో వరద ప్రవాహం పెరిగి నీరు చేరుతోంది. రిజర్వాయర్ నీటిమట్టం గురువారం సాయంత్రానికి 1640.8 అడుగులకు చేరింది. వరదలకు ముందు రిజర్వాయర్లో 1635 అడుగుల డెడ్ స్టోరేజ్ ఉండగా వరదనీరు చేరడంతో 5.8 అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. కర్ణాటకలోని హిరియూరు, శిర తదితర ప్రాంతాల్లో భారీ వర్షాల కురవడంతో బీటీపీ ప్రాజెక్టు నీరు చేరుతుండటంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పాతకోట, పోరాట కాలనీ, శ్రీరాముల పేట, సుంకలమ్మపాలెం, బంకమట్టివీధి తదితర ప్రాంతాల్లో కరెంటులో వోల్టేజ్తో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని సీపీఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ గురువారం ఏఈ వీరాంజనేయరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీలలో విద్యుత్ లో వోల్టేజ్తో గృహాల్లోని విద్యుత్ పరికరాలు ఏసీలు, ఫ్రిడ్జులు,కూలర్లు, టీవీలు, ఫ్యాన్లు కాలిపోతున్నాయి. విద్యుత్ అధికారులు మాత్రం విద్యుత్ బిల్లులు బొగ్గు, ట్రూఅప్చార్జెస్ పేరుతో ఇష్టానుసారం వసూలు చేస్తున్నారు. కరెంటు పోతే ప్రజలు సంబంధిత అధికారులకు ఫోన్లు చేస్తే స్పందించే నాథులే కరువైనారు. అంతేకాకుండా విద్యుత్ సమస్యలతో సామాన్య ప్రజలు, వృద్ధులు, పేషెంట్లు, బాలింతలు, చిన్నపిల్లలు ఉక్కపోతతో మరోపక్క దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విద్యుత్ అధికారులు ప్రజలు కట్టే విద్యుత్తు బిల్లు ద్వారా జీతాలు తీసుకుంటూ కరెంటు పోయినప్పుడు ప్రజలు ఫోన్లు చేస్తే కరెంటు అధికారులు స్పందించకపోవడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని విద్యుత్తు అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో విద్యుత్తు కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రమణ, శ్రీనివాస్ యాదవ్, నాగేంద్ర, ఉమా గౌడ్ పాల్గొన్నారు.

పాత నేరస్తుల ఇళ్లల్లో సోదాలు

విశాలాంధ్ర-రాయదుర్గం: మండల పరిధిలోని మెచ్చిరిలో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలతో రాయదుర్గం సీఐ శ్రీనివాసులఆధ్వర్యంలో పోలీసులు రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో క్షుణ్ణంగా గురువారం పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అంతేకాకుండా పశువుల పాకలు, వామిదొడ్లు, తదితర ప్రదేశాలను జల్లెడపట్టారు. రికార్డులు లేని ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన రహదారి-కాలనీలలో పోలీసులు కవాతు చేపట్టారు. గ్రామసభ నిర్వహించి ఎన్నికల కౌంటింగు రోజున కానీ, ఆ తర్వాత కానీ గొడవలు అల్లర్లకు దిగితే చట్టం గట్టిగా పని చేస్తుందని సీఐ శ్రీనివాసులు గ్రామ ప్రజలకు. ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్, కనేకల్లు ఎస్సైలు, రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

విత్తన పంపిణీకి కమాండ్ కంట్రోల్ ఏర్పాటు

విశాలాంధ్ర-అనంతపురం: వేరుశనగ విత్తనపంపిణీ- భారీవర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) తెలిపారు. వేరుశనగ విత్తన పంపిణీ మరియు భారీ వర్షాలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులున్నట్లయితే జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్కు ఫోన్ చేసి తెలియజేయవచ్చున్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18004258802, 08554-234122,18004258803, 08554-239822, 18004258804, 08554-231722.జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లకు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు.

పాఠశాలలు పునఃప్రారంభం రోజే పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఉచిత పాఠ్య పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని ఎంఈవో నరసింహారాజు తెలిపారు. ఇప్పటికే మండల స్టాక్ పాయింట్లకు చేరుకున్నాయని,2024-25 విద్యాసంవత్సరానికి పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని. జూన్12న స్కూళ్లు తెరిచిన రోజు నుంచే వీటిని పంపిణీ చేపట్టనున్నామన్నారు. అయితే ప్రైవేట్ స్కూళ్లకు అవసరమైన పాఠ్య పుస్తకాలను రెండు రోజుల్లో విడుదల చేయనున్నా మని తెలిపారు.

గో..వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన నరసింహస్వామి

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని పెన్న హోబిలం శ్రీలక్ష్మి నరసింహస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం శ్రీ వారు గో వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేకువజామున నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఉభయదేవేరులతో కలిసి శ్రీవారుని మాడ వీధుల్లో ఊరేగించారు. వాహన సేవ తదుపరి పల్లకి సేవ నిర్వహించారు. సాయంత్రం శేష వాహనోత్సవం పై శ్రీవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయకుమార్, ఆలయ అర్చకులు ద్వారకనాథ్ స్వామి, గుండురావు స్వామి, బాలాజీ, దేవదాయ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపుకు అందరూ సహకరించండి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా కేంద్రంలోని మూడోపట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని నాల్గవ రోడ్డు, ఐదవ రోడ్డు, ఆరవ రోడ్డు, ఎం.జి పెట్రోలు బంకు సమీపంలోనీ సర్వీస్ రోడ్డు, నడిమివంకల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, నగర సీఐలు రెడ్డెప్ప, ప్రతాప్రెడ్డి నారాయణరెడ్డి, ఎస్సై గోపాలుడు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సీఆర్పిఎఫ్ పోలీస్ బలగాలు మరియు నగర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ నిధులతో తాగునీటి బోరు



విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని పెన్నహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు సెక్షన్పల్లి గ్రామ పంచాయతీ నిధులు రూ.1.50 లక్షలను మంజూరు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారికి విజయ్ కుమార్ తెలిపారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు తాగునీటి కొరత తలెత్తకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు అధికారులు పంచాయతీ నిధులు కేటాయించి గురువారం మంచినీటి బోరు వేయడం హర్షనీయమని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు మరియు దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శేష వాహనంపై విహరించిన నరసింహ స్వామి

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నహోబిలం శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి బ్రహ్మోత్సవాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం సాయంత్రం శ్రీవారి శేష వాహన సేవను ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనరసింహస్వామి వారు శేషవాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు. శేష వాహన సేవను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.శేష వాహనంపై కొలువుదీరిన దేవదేవుడు మానవుల్లోని కల్మషాన్ని హరిస్తాడని ఈ సేవ అంతరార్థం. శేషుడిని దర్శిస్తే పశుత్వం తొలగి మానవత్వం, దాని నుండి దైవత్వం సిద్ధిస్తాయని భక్తులు నమ్ముతుంటారు. స్వామి వారు దాస భక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన ఆదిశేషుడిపై ఉభయ దేవేరులతో కలిసి ఊరేగుతూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తుంటాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ వాహన సేవలో ఆలయ అర్చకులు, ఉత్సవ దాతలు పాల్గొన్నారు.

జిల్లాకు భారీ వర్ష సూచన..అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి-జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: రానున్న మూడు, నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని విధాల సిద్ధంగా ఉంటూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో వచ్చే 3, 4 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు వస్తే ఏం చేయాలి అనే దానిపై ఆయా శాఖల పరిధిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. తహసిల్దార్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు వర్షాలు వస్తున్నవేళ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలియజేయాలని, చెరువులు, వాగులు, వంకల్లో నీటి ప్రవాహ స్థాయిలను తెలపాలని, నిత్యవసరాలు, పాలు, నీళ్ల విలువ ఉంచుకునేలా చూడాలన్నారు. ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో రేడియో సౌకర్యం కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో వరి, మొక్కజొన్న పంటలు కోత సమయంలో ఉండడంతో నీరు నిల్వంచకుండా రైతాంగం చూసుకోవాలని, రైతులకు అవసరమైన టార్పాలిన్ లను అందించాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో నాయకులతో సమావేశాలు నిర్వహించుకుని వర్షాలపై, జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాలపై కమాండ్ కంట్రోల్ నుంచి మానిటర్ చేయాలన్నారు. పశువులు చనిపోకుండా షెడ్డులో పెట్టుకునేలా రైతులను అప్రమత్తం చేయాలని, ఆర్టీసీ బస్సులు కల్వర్టులు, కాజ్వేలలో వెళ్లకుండా డ్రైవర్లకు అవగాహన కల్పించడం చేయాలని ఆదేశించారు. భారీ వర్షం వల్ల విద్యుత్ పోల్స్ పడిపోయినా త్వరితగతిన మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ఒక టీం ఏర్పాటు చేసి ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనం సిద్ధంగా ఉంచుకొని ఇబ్బంది వస్తే వెంటనే రెస్పాన్స్ అవ్వాలని, డ్రైనేజీ పూడిక, పడిపోయిన చెట్ల తొలగింపు ఎప్పటికప్పుడు చేయాలన్నారు. నీటి ప్రవాహం ఎక్కువైనప్పుడు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉందని, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రెవెన్యూ అధికారులు పోలీసు వారితో ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్‌లో ఉండాలని, వారికి అవసరమైన సహకారం అందించాలన్నారు. వచ్చే 48 గంటల్లోపు జిల్లాలోని ఎఫ్.పి షాపులకు రేషన్ సరఫరా చేయడం పూర్తి చేయాలన్నారు. గతంలో నీటి ప్రవాహాలకు గురైన లోతట్టు ప్రాంతాల్లో తహసిల్దార్లు సమావేశం నిర్వహించి భారీ వర్షాలపై ప్రజలకు తెలియజేయాలని, గుత్తిలో భారీ వర్షం పై అవగాహన పెంచాలన్నారు. జిల్లా అధికారులంతా వారి శాఖ పరిధిలో వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి పర్యటించాలని, అర్బన్ ప్రాంతాల్లో డ్రైనేజీలను శుభ్రం చేయించాలన్నారు. వర్షాల వల్ల కల్వర్టులు వెంటనే తెగిపోయే అవకాశం ఉందని, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మట్టి, కంకర సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో చేతి పంపుల మరమ్మతులు పూర్తి చేయాలని, ఉపాధి హామీ కింద హెచ్.ఎల్.సి కాలువలో డీసిల్టింగ్ పనులు చేపట్టాలన్నారు. వర్షాలు వస్తున్న నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డీఆర్వో జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, ఆర్డీవోలు రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, జి.వెంకటేష్, డిపిఎం ఆనంద్, డిప్యూటీ కలెక్టర్లు వసంతబాబు, వెన్నెల శ్రీను, కరుణ కుమారి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సీపీవో అశోక్ కుమార్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ శోభారాణి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, డీఈఓ వరలక్ష్మి, ఇంచార్జ్ డిఎంహెచ్వో డా.సుజాత, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశేనాయక్, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, హార్టికల్చర్ డిడి నరసింహారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్డి పివిఎస్ఎన్ మూర్తి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మెప్మా పీడీ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయంపై జోరుగా పందేలు

జూన్ 4వ తేదీన తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

విశాలాంధ్ర-రాప్తాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జూన్4వ తేదీన జరగనున్న ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంపై గ్రామాల్లో టీడీపీ, వైసీపీ శ్రేణులు భారీ బెట్టింగులు (పందేలు)కడుతున్నారు. నాయకుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఓటర్లు ఏం తీర్పు చెప్పారనే విషయం మరో 10రోజుల్లో తేలిపోనుంది. జూన్ 4వ తేదీన విజయం ఎవరిని వరిస్తుందో.. ఎవరిని దూరం పెడుతుందో తెలుస్తుంది. అప్పటి వరకు అంతా ఎదురుచూడాల్సిందే. కానీ కొంతమంది ఔత్సాహికులు అప్పటి దాకా ఎదురుచూడలేక పోతున్నారు. ఫలితాలకు ముందే రాప్తాడు ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మరోసారి గెలుస్తాడని కొంతమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ మంత్రి పరిటాల సునీత విజయం సాధిస్తుందని కొంతమంది టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంతో ఉన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే..ఐపీఎల్‌లో బెట్టింగ్‌లు పెడుతున్న తీరులో ఇప్పుడు ఎలక్షన్ రిజల్ట్స్‌పై కూడా బెట్టింగ్‌ల దందా జోరుగా కొనసాగుతోంది. ఈ తంతు పట్నం, పల్లెల్లోకీ విస్తరించింది. ఏ పార్టీకి ఎన్ని ఓట్లు రాబోతున్నాయి? గ్రామాల వారీగా, బూతుల వారీగా ఎంత మెజారిటీరాబోతోంది? ఎవరు ఓడిపోబోతున్నారనే అంశాలపై జోరుగా బెట్టింగ్ లు సాగుతున్నట్టు తెలుస్తోంది. మంచి మెజారిటీతో సునీత గెలుస్తుందని టీడీపీ శ్రేణులు, దాదాపు 15 వేల మెజార్టీతో ప్రకాష్ రెడ్డి గెలుపొందుతాడని కొందరు పందెం కాస్తున్నారు. కొన్ని చోట్ల రూ లక్షల్లో, మరికొన్ని చోట్ల భూము లను కూడా బెట్టింగ్ పెడుతున్నారని తెలిసింది. టీడీపీ, వైసీపీ అభ్యర్థులు కూడా గెలుపు తమదేనంటూ ఆయా పార్టీల శ్రేణులతో మెజార్టీపై అంచనాలు కూడా వేస్తున్నారు. జన్ 4వ తేదీన రాప్తాడు ఎమ్మెల్యేగా ఎవరు గెలుస్తారో ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓటరు తీర్పే తుదినిర్ణయం కానుంది.

జిల్లాలో ఫైర్ క్రాకర్ల తయారీ, రవాణాపై నిషేధం-జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతిభద్రతలను కాపాడేందుకు జూన్ 6వ తేదీ వరకు ఫైర్ క్రాకర్ల తయారీ, అమ్మకం, కొనుగోలు, వినియోగం మరియు ఫైర్ క్రాకర్ల రవాణాపై నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ ఎన్నికలు-2024 దృష్ట్యా శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా పేలుడు చట్టం 1884 లోని సెక్షన్ 6 (ఏ) ప్రకారం జిల్లాలో ఫైర్ క్రాకర్ల తయారీ, అమ్మకం, కొనుగోలు మరియు వినియోగం మరియు ఫైర్ క్రాకర్ల రవాణాపై నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్ మరియు ప్రకటనలో గెలుపొందిన అభ్యర్థులు వారి మద్దతుగా విజయోత్సవాలు నిర్వహించే క్రమంలో బాణాసంచా కాల్చడం వాటివల్ల తలెత్తే వివిధ పరిణామాలను దృష్టిలో వుంచుకొని జిల్లా ఎస్పీ వారి నివేదిక మేరకు జిల్లాలో ఫైర్ క్రాకర్ల తయారీ, అమ్మకం, కొనుగోలు మరియు వినియోగం మరియు ఫైర్ క్రాకర్ల రవాణాపై నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడం మూలంగా తలెత్తే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఈమేరకు నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలోని బాణసంచా (క్రాకర్స్) దుకాణాల నిర్వాహకులు పై ఆదేశాలను ఎలాంటి ఫిరాయింపులకు తావులేకుండా నిశితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే భారతీయ శిక్షాస్మృతి 1860లోని సెక్షన్ 436 ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు. సార్వత్రిక ఎన్నికలను సజావుగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించడం కోసం 06.06.2024 వరకు జిల్లాలో అగ్నిమాపక పటాసుల వినియోగం/తయారీ/రవాణాపై నిషేధాన్ని పాటించాలని జిల్లా ఎస్పీని కోరారు.

నిస్వార్థ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడంలో భాగంగా మరియు విద్యార్థులు వారు చదువుతున్న తరగతులలో వెనుకబడిన అంశాల్లో ముందుకు తీసుకురావడం కోసం అలాగే వారికి ఇష్టమైనటువంటి సహపాఠి అంశాలపై శిక్షణ ఇవ్వడంలో భాగంగా నిస్వార్థ స్వచ్ఛంద సేవా సంస్థ 21 రోజుల వేసవి వికాసంలి అనే కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ శిక్షణలో 18 అంశాల పైన 20 మంది నిస్వార్థ ఉపాధ్యాయులు తో స్వచ్ఛందంగా శిక్షణ ఇవ్వడం ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం స్థానిక శిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేసవి వికాసం ముగింపు కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుంచి 21వ తేదీ వరకు 4 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉదయం మరియు సాయంత్రం వేళల్లో యోగ, ఏరోబిక్ డాన్స్, భగవద్గీత శ్లోక పఠనం, నీతి కథలు, ముగ్గులు, గానం చిత్రలేఖనం, మంచి చేతి వ్రాత, షటిల్, సెవక్ తక్ర, ఖోఖో, ఫుట్బాల్, రూబిక్ క్యూబ్, పజిల్స్, చదరంగం, తెలుగులో చదవడం రాయడం, ఇంగ్లీషులో చదవడం రాయడం మరియు గణితంలోప్రాథమిక పరిక్రియలులి అనే అంశాల పైన ఒక్కో అంశం ఒక్కొక్క గంటసేపు వారికి నచ్చిన అంశాల పైన తర్ఫీది ఇవ్వడం హర్ష నియమన్నారు. అనంతరం వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు, మరియు వేసవి వికాసం కార్యక్రమంలో నిస్వార్థంగా సేవలు అందించిన 18 మంది ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేశారు.

ఈకార్యక్రమంలో నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్తో పాటు మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప,గీత ప్రచార సమితి దివాకర్, బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం పుష్ప అక్క, లయన్స్ క్లబ్ సభ్యులు గణేష్ బాబు, శిరిడి సాయి సేవా సమితి అధ్యక్షులు ప్రతాప్రెడ్డి, ఆయుర్ అధ్యక్షులు సుధాకర్, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు అమలు పరిచిన పోలీసులు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను పోలీసులు అమలు పరిచారు. బహిష్కరణకు గురైన 8 మందికి నోటీసులు అందజేసి జిల్లాహద్దులు దాటించారు. మట్కాతో పదే పదే సంబంధాలు కొనసాగిస్తున్న నలుగురిని ఇతర రాష్ట్రాల మద్యంకు సంబంధిం చిన కేసుల్లో నిందితులు ఇద్దరిని ప్రజల్ని భయాందోళనలకు గురి చేస్తున్న మరో ఇద్దరిని మొత్తం 8మందిని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ 8 మందిలో ముగ్గురికి ఈ ఏడాది జులై 15 వరకు.మిగితా ఐదుగురికి మూన్నెళ్ల పాటు జిల్లా బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు అమలులో భాగంగా ఆయా పోలీసులు నోటీసులు అందజేసి జిల్లా దాటించారు. బహిష్కరణ వేటుకు గురైన 8 మంది వీరే..

గడిమాబు అలియాస్ గాడిమాబు అలియాస్ సి.మాబు (63ఏళ్లు), శాంతినగర్, గుంతకల్లు (మట్కా), కడపల వెంకటరాముడు అలియాస్ వెంకటరమణ అలియాస్ కోడి వెంకటరాముడు, (37ఏళ్లు), రాణి నగర్, అనంతపురం(మట్కా),దూదేకుల అబ్దుల్ అలియాస్ అబ్దుల్లా (55 ఏళ్లు), మెయిన్ రోడ్డు, గార్లదిన్నె మండల కేంద్రం (మట్కా), షికారి భగవాన్ అలియాస్ షికిరి భగవాన్, వయస్సు (53 ఏళ్లు), బుడ్డప్ప నగర్, అనంతపురం (ఎన్డిపిఎల్), అంకె నారాయణ అలియాస్ అంకె నారాయణస్వామి, (36 ఏళ్లు), బెలుగుప్ప మండలం.గంగవరం, (ఎన్డిపిఎల్), చాకల చలపతి అలియాస్ మీసాల చలపతి, వయసు (60ఏళ్లు), తారకరామాపురం కొట్టాల, వేణుగోపాల్ నగర్, అనంతపురం (మట్కా),ఎరుకల ముత్యాలన్న అలియాస్ ముత్యాలు అలియాస్ ముత్యాలప్ప అలియాస్ జోల్లోడు,(32ఏళ్లు), గుండ్లపల్లి కాలనీ, కంబదూరు మండల కేంద్రం (గుండా),ఎరుకల శేఖర్ అలియాస్ ఎరుకుల రాజశేఖర్ అలియాస్ గుండబండ, (27ఏళ్లు), కంబదూరు మండల కేంద్రం (గుండా)లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తిపై ఎలుగుబంటి దాడి

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలోని కంబాలపల్లికి చెందిన గొల్ల హనుమంతరాయుడు ఉదయం పొలంలోకి వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో చింతచిగురాకు కోస్తుండగా పక్కనే ఉన్న ముళ్ళ పొదుల్లో ఉన్న ఎలుగుబంటి అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపడటంతో రోడ్డు పక్కన అటు ఇటు వెళ్తున్న గమనించి మెరుగైన వైద్య చికిత్స కోసం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికెళ్లి బాధి తుని పరామర్శించి ధైర్యం చెప్పారు. భవిష్యత్తు ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటామని వారు తెలిపారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలో గురువారం అన్నదానం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు కృష్ణవేణి తెలిపారు. రాయలచెరువు గ్రామానికి చెందిన ముప్పవరపు రామకృష్ణ వర్ధంతిని సందర్భంగా ఆయన కుమారుడు మురళీకృష్ణ ఆధ్వర్యంలోఅన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మురళి కుటుంబ సభ్యులు ఆశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-యాడికి: ఎన్నికల ఫలితాలు దృష్టిలో ఉంచుకొని మండలంలోని రౌడీ షీటర్లకు సీఐ నాగార్జున రెడ్డి గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఫలితాల రోజు గాని తర్వాత గాని గ్రామాల్లో నేర చరిత్ర ఉన్నటువంటి వ్యక్తులు ఎటువంటి అల్లర్లకు గొడవలకు పాల్పడిన కఠినచర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. సోషల్ మీడియా ద్వారా రాజకీయ పార్టీల పరంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేసినా తగుచర్యలు తీసుకుంటామని సీఐ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

ఉరుసు ఉత్సవాలు వాయిదా

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కలుహొళ్లలో శుక్రవారం నుండి జరగాల్సిన షాబాజ్ దివాన్‌వలీ ఉరుసు ఉత్సవాలు అనివార్య కారణాలతోవాయిదా వేసినట్లు దర్గా ముతవలి, ఖాజీ యూసఫ్ వలి తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాలు జరిపేందుకు కర్నూలు క్రిమినల్ కోర్టు నుండి ఉత్తర్వులు తీసుకున్నామని బందోబస్తు కోసం బొమ్మనహాల్ తహసీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ వారిని సంప్రదించగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇక్కడ బందోబస్తు కేటాయించలే మని వారు సూచించినట్లు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఉరుసు ఉత్సవాలు జరిపేందుకు మరోసారి తేదీలను నియమిస్తామని కావున భక్తులు సహకరించాలని తెలిపారు.

జోడిలింగాల సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని మహా పుణ్యక్షేత్రమైన జోడిలింగాల సంగమేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు గురు వారం దేవాదాయశాఖ అధికారులసమక్షంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. దేవస్థానంలోహుండీలలో భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి జె.లక్ష్మీ నారాయణ పర్యవేక్షణలో హుండీలను లెక్కింపు చేయడం జరిగింది. ఈలెక్కింపులో మొత్తం రూ.3,24,075లు స్వామి వారికి ఆదాయం 75 రోజులకు వచ్చినట్లుతెలియ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సాకే రమేష్ బాబు, ఆలయసిబ్బంది సాయినాథ్, ఆలయ కమిటీ చైర్మన్ రామదుర్గం కిష్టప్ప, మేడ శంకర్ రెడ్డి, ఎర్రగడ్డ అలివేలమ్మ, లీలావతి, రెంటాలా శ్రీనివాస్, ప్రతిభా భారతి,యం. పద్మావతి, అర్చకులు మహేష్ స్వామి, ఆలయ సిబ్బంది సునీత భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, మే 2024

పండ్ల తోటల పెంపకంపై రైతులు ఆసక్తి చూపాలి

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన పీడీ విజయేంద్ర ప్రసాద్

విశాలాంధ్ర-గోరంట్ల: పండ్ల తోటల పెంపకం పై చిన్న సన్నకారు రైతులు అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ పీడీ విజయేంద్రప్రసాద్ మరియు ఏపీ డి శివానంద నాయక్ లు కోరారు. ఈ సందర్భంగా గురువారం గోరంట్ల మండలంలోని కరావులపల్లి తండా వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను పిడి, ఏపీడిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో ఉపాధి హామీ కూలీల శాతం తక్కువగా ఉందని మరింత పెంచేందుకు ఉపాధి హామీ సిబ్బంది పని చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ కూలీలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కూలీలను మాట్లాడారు. అనంతరం పట్టణంలోని ఉపాధి హామీ ఓ కార్యాలయంలో హార్టికల్చర్ సిబ్బంది వ్యవసాయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బందితో 2024 - 25 ఏడాదికి సంబంధించి పండ్లతోటల పెంపకం ప్రణాళికపై సూచనలు చేశారు, చిన్న సన్నకారు రైతులు పండ్ల తోటల పెంపకం పై అవగాహన పెంచాలని అలాగే ప్రతి ఒక్కరికి కొరత లేకుండా పండ్ల మొక్కలను సరఫరా చేయాలని సూచించారు, అలాగే కూలీల శాతం కూడా పెంచాలని ఎస్సీ ఎస్టీలకు ఉపాధి హామీ పనులు అడిగిన వారందరికీ కల్పించాలన్నారు. అలాగే పండ్ల తోటల పెంపకం సంబంధించి దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ వేగవంతంగా ఫీల్డ్ విజిట్ చేసిన అనంతరం మొక్కలను ఇవ్వాలన్నారు, ఈ సమావేశంలో ఎం ఎస్ డి శివశంకర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఏపీ డి అసిస్టెంట్ కుమార్, ఏపీఓ వరప్రసాద్ తోపాటు టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పి అరుణ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ను హిందూపురం సమీపంలో బిట్ కళాశాల నందు మడకశిర, పెనుగొండ, కదిరి, హిందూపురం, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన మరియు పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. లేపాక్షి మండలంలోని చోళ సముద్రం సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గం, ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన కౌటింగ్ కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించుచున్నామని తెలిపారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ అనంతపురం జేఎన్టీయూలో చేపడుతున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 14 టేబుల్ ఏర్పాటు చేయడం జరిగిందని. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి21 రౌండ్లు కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుంది. మడకశిర నియోజకవర్గానికి 19 రౌండ్లు, పుట్టపర్తి నియోజకవర్గానికి 18 రౌండ్లు, ధర్మవరం, కదిరి నియోజకవర్గం 21 రౌండ్లు నిర్వహించడం జరుగుతుందని, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గానికి, 19 రౌండ్లు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గానికి నియోజకవర్గానికి 19 రౌండ్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఈనెల 24వ తేదీన, జూన్ ఒకటో తేదీన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 26వ తేదీన మొదటి ర్యాండమేజేషన్, జూన్ రెండో తేదీన రెండవ రాండంజేషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 119 మంది మైక్రో అబ్జర్వర్లు సిబ్బంది నియమించడం జరిగిందని తెలిపారు . ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రతా ప్రమాణాలనుపాటిస్తున్నామని నిర్ణీత సమయంలోగా ఫలితాలను వెల్లడించేందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచామని చెప్పారు. కేంద్ర బలగాలతో పాటు సుమారు 460 మంది సివిల్ పోలీసులు భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. 160 సీసీ కెమెరాలు అమర్చామని, వాటిని మానిటరింగ్ రూమ్ కు అనుసంధానం చేసి రోజువారీ పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఒక్కో టేబుల్ కు గాను ఒక్కో కౌంటింగ్ సూపర్ వైజర్, ఒక్కో కౌంటింగ్ అసిస్టెంటు, ఒక్కో మైక్రో అబ్జర్వర్ను నియమించామని చెప్పారు. పార్లమెంటు పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నిర్వహించనున్నామని, దానికి గాను రెండు హాళ్లను గుర్తించామని, . శ్రీ సత్య సాయి జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో 1852 పోలింగ్ స్టేషన్లలో 1403259 మంది ఓటర్లు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని సీఈఓ కు జిల్లా కలెక్టర్ వివరించారు. స్థానిక కలెక్టరేట్లో వీడియో కన్ఫరెన్స్ కార్యక్రమానికి డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దానగుణం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతిఒక్కరూ దాన గుణం అలవర్చుకోవాలని శ్రీషిరిడి సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు కాటం వీరనారాయణ, ఉపాధ్యక్షులు టిసి.నారాయణరెడ్డి సి.రామ లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా సాయి నగర్ పుట్టపర్తి రోడ్డులోని షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం బాబాకు ప్రీతి అయిన రోజు కావడంతో ఆలయంలో ప్రత్యేక, విశేష పూజలు అర్చనలు అర్చకులు, భక్తాదులు నడుమ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో షిరిడీలో జరిగే విధంగా నిర్వహించారు. బాబా అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ వారు నిర్వహించారు. మా ఆలయంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జె.సూర్యనారాయణ సహకార దర్శి జిసి. నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతం : శిరిడి సాయిబాబా ఆలయంలో 25 మంది దంపతులచే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు అర్చకులు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా సామూహిక వ్రతం చేయిస్తూ, వ్రతం యొక్క కథను కూడా వివరించారు. అర్చకులు మాట్లాడుతూ అనాదిగా పూర్వీకుల నుంచి వస్తున్న ఈ వ్రతమును నేటి కాలంలో కూడా ఆచరిస్తే, కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుందన్నారు. ఇలాంటి వ్రతాలు సామూహికంగా చేయడం పట్ల భక్తులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కేజీబీవీ ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: సత్యసాయి జిల్లాలో కేజీబీవీ నాలుగు మండలాల్లోనే పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అర్హులైన విద్యార్థినిలు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు. జిల్లాలోని కేజీబీవీ నల్లచెరువు, తనకల్లు, గాండ్లపెంట, కనగానపల్లి, ఈమండలాల్లో ఎంపీసీ, బైపీసీ, గ్రూపులు ఉన్నాయని ఆసక్తి కల విద్యార్థినిలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మే 29వ తేదీ లోపల ఈ దరఖాస్తులను ఆయా పాఠశాలల్లో అందజేయాలన్నారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

బీసీజీ టీకాల కార్యక్రమం తనిఖీ

విశాలాంధ్ర-పరిగి: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హెల్త్, వెల్నెస్ కేంద్రాల్లో గురువారం నిర్వహించిన వయోజనులకు బీసీజి టీకా కార్యక్రమాన్ని ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ స్వరూప రెడ్డి, డాక్టర్ నవీనల పర్యవేక్షక బృందం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారులు బీసీజీ టీకా యొక్క ఆవశ్యకతను వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నేడు 428 మందికి బీసీజి టీకాలు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆరోగ్య, ఆశ, ఏంఎల్హెచ్పిలు , తదితరులు పాల్గొన్నారు.

కార్డాన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలో పుట్టపర్తి మడకశిర రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ కుమార్ మడకశిర రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మనోహర్ గుడిబండ ఎస్సై మునిప్రతాప్, ఆధ్వర్యంలో 5 మండలాల పోలీసు సిబ్బందితో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా గుడిబండ మండలం మందలపల్లి దిన్నేహట్టి తదితర గ్రామాల్లో కార్డాన్ సెర్చ్ నిర్వహించి నేర చరిత్ర కలిగిన వారిని ఇళ్ళను తనిఖీలు చేసి భారత ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు గతంలో గ్రామాల్లో పెట్రోల్, డీజిల్ అమ్మువారిని హెచ్చరించి, గ్రామాల్లో సరైన వాహన పత్రాలు చూపించకుండా నడుపుతున్న సుమారు 17 మోటార్ సైకిళ్ళను సీజ్ చేయడం జరిగింది. సమావేశం ఏర్పాటు చేసి సాదారణ ఎన్నికల లెక్కింపు గురించి జాగ్రతలు ప్రజలకు వివరించారు.

ఆటో బోల్తా -పదిమంది మహిళా కార్మికులకు గాయాలు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ జాతీయ రహదారిలో టెక్స్ పోర్ట్ గార్మెంట్స్ సమీపంలో ఆటోబోల్తా పడి 10 మందికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వీరిలో ఇద్దరికీ తీవ్రగాయాలు, తలకు బలమైన గాయం కావడంతో వడ్డి పల్లి కి చెందిన కార్మికురాలు అనురాధమ్మను ఆసుపత్రికి తరలించారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కార్మికులకు బస్సు సౌకర్యం కల్పించక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీఎం నాయకుడు ప్రవీణ్ మండిపడ్డారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించి నెల రోజుల పాటు సెలవు ఇవ్వడంతో పాటు వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల భద్రత పై యజమాన్యం బాధ్యతా రాహిత్యంతో వ్యవహరిస్తోందని, కార్మికులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన వైసీ గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర-మడకశిర : శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైసీ తిమ్మారెడ్డి జ్ఞాపకార్థంగా గురువారం స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్‌రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ దంపతులు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ప్రదక్షణలు చేసి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ ఏడాదిలో వర్షాలు బాగా కురిసి రైతులందరూ పంటలు బాగా పండించి సిరి సంపదలతో తూలనాడా లని దేవుడిని మొక్కుకున్నారు. గోవర్ధన్ రెడ్డి నివాసంలో నాయకులకు తేనేటి విందును ఏర్పాటు చేసి ఎన్నికల సరళని గూర్చి చర్చించారు.

పేదలకు వైద్యం చేయడమే మాలక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేదలకు వైద్యం చేయడమే మా లక్ష్యము అని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు తొగట వీధిలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణంలో 99వ ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రముఖ వైద్యులైన డాక్టర్. వివేకుల్లయప్ప, డాక్టర్. వెంకటేశ్వర్లు, డాక్టర్. సాయి స్వరూప్, డాక్టర్. ఎం. సుబ్రహ్మణ్యముల చేత రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య విషయాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు రెడ్డిపల్లి సుబ్బమ్మ ,కీర్తిశేషులు రెడ్డిపల్లి రామప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు రామచంద్ర, రాజేశ్వరి, సాయి మనోజ్ వ్యవహరించడం జరుగుతోందని తెలిపారు. అంతేకాకుండా ఈ శిబిరంలో ఒక నెలకు సరిపడు మందులను కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతినెలా 150 మందికి అనాథలకు ఒంటరి మహిళలకు 200 రూపాయలు చొప్పున గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ కమిటీ ద్వారా పెన్షన్స్ కూడా అందజేయడం జరుగుతోందని తెలిపారు. కావున ఈ ఉచిత వైద్య శిబిరమును పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని,తమ ఆరోగ్యమును కాపాడుకోవాలని తెలిపారు.

పుష్ప మండప, హంసవాహనంలో విహరించిన చెన్నకేశవ స్వామి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామిబ్రహ్మోత్సవ వేడుకలు కనుల పండువగా కొనసాగుతున్నాయనీ ఆలయ ఈవో వెంకటేశులు, ఉభయ దాతలు, అర్చకులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బ్రహ్మోత్సవేడుకల్లో భాగంగా 9వ రోజు గురువారం ఉదయం అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి తొలి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పుష్ప మండప వాహనం ద్వారా పట్టణ పురవీధులలో ఊరేగించారు.పుష్ప మండప ఉభయ దాతలు డివి వెంకటేశులు అండ్ సన్స్, డిపి. వెంకటేశులు పేరిట అర్చకులు అర్చనలు, పూజలు నిర్వహించి.. రథోత్సవ కమిటీ తరఫున ఘనంగా సత్కరించారు. ఉదయం 11 గంటలకు వసంతోత్సవం (చక్రస్నానం) సాంప్రదాయ పద్ధతిలో ఉత్సవ విగ్రహాలకు, సుదర్శన చక్రం కు అర్చకులు నిర్వహించారు. చక్రస్నానమునకు ఉభయ దాతలుగా కీర్తిశేషులు వంకదారి గౌరమ్మ, కీర్తిశేషులు వంకదారి సత్యనారాయణ జ్ఞాపకార్థం నాగమణి, కేశవ, రామానుజ ప్రసాద్, నిఖిల, వంకదారి లక్ష్మి, చెన్నకేశవ, జయశ్రీ, గోదామృత వ్యవహరించారు.సాయంత్రం హంస వాహనంలో పట్టణ పురవీధులలో స్వామి వారిని ఊరేగించారు. ఉభయ దాతలుగా తిరుచానూర్ హరిప్రసాద్, కృష్ణ మూర్తి, రామ్మోహన్, రంగ మన్నార్, రవికృష్ణ, వినోద్ కుమార్, వ్యవహరించారు. పుష్ప మండప, హంస వాహన లో ఆశీనులైన స్వామి వారిని రథోత్సవ కమిటీ, ఉభయ దాతలు, భక్తులు రతాన్ని లాగి ప్రారంభించారు. దాతల పేరిటన ప్రత్యేక పూజలు వనర్చి, తీర్థ ప్రసాదాలతో పాటు దాతలను ఘనంగా రథోత్సవ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం అర్చకులు, భక్తాదుల నడుమ సత్కరించారు. ఆలయము వెలుపల, బయట విద్యుత్ దీపాలతో అలంకరణ, వివిధ పూలమాలతో అలంకరణ చేసిన వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం రథోత్సవ కమిటీ వారు, అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే నెలలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, భక్తాదులందరికి అన్ని సౌకర్యాలు కూడా కల్పించి, వేడుకల్లో వివిధ వాహనాల్లో స్వామివారిని ఊరేగించడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో ఉభయ దాతల సహాయ సహకారంతోనే విజయవంతంగా ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నడుస్తోందని, వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలిపారు. ఈ ఊరేగింపులో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్ల పుల్లయ్య బృందం, గోదా రంగనాథ మహిళా మండలి గురువు భవాని, అధ్యక్షులు మంజుల, వారి శిష్య బృందం ప్రదర్శించిన కోలాటం, అన్నమయ్య పాటలు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయి.

ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు, ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, హరి, రథోత్సవ కమిటీ సభ్యులు,భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోవెలగుట్టపల్లి వాసికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లికి చెందిన మండ్లి శ్రీకాంత్ కుమార్ యాదవ్ అనే విద్యార్థి దేశంలోనే సియన్ఏలో మొదటి ర్యాంకు సాధించి 9 గోల్డ్ మెడల్స్ పొంది అరుదైన గౌరవం పొందాడు. గురువారం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ సి వి ఆనంద్ బోస్ చేతుల మీదుగా 9 గోల్డ్ మెడల్స్ ఒక ప్లాటినంతో పాటు నగదు బహుమతి పురస్కారాన్ని ప్రశంస పత్రాలతో సత్కరించబడ్డాడు. 2023 పరీక్షలలో ఆవిద్యార్థి దేశంలోనే మొదటి ర్యాంక్ సాధించిన వారిలో శ్రీకాంత్ కూడా ఉన్నాడు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన మండ్లి కేశవ, నాగేంద్రమ్మ దంపతులకు జన్మించిన శ్రీకాంత్ పుట్టపర్తి జిల్లాకే మంచి పేరు తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశలను మమ్ము చేయకుండా కష్టపడి చదివినందుకు గోల్డ్‌మెడల్స్‌తో సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. కాగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రత్యేక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించడం ఆనవాయితీగా వస్తోంది. విద్యార్థులను మరింత ప్రోత్సాహం అందించడానికి ఆ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఆ విద్యార్థికి దక్కిన అరుదైన గౌరవాన్ని పలువురు స్వాగతిస్తూ అభినందించారు.

పవన్ ఓడిపోతాడని అనడం హాస్యాస్పదం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో సరిగాఅడ్రస్ కూడా లేని అవినీతి అనకొండ ఉషశ్రీచరణ్ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఓడిపోతాడనడం హాస్యాస్పదం మీరు పెనుకొండలో జనసేన-టీడీపీ-బిజెపి కూటమి అభ్యర్థి సవిత చేతిలో ఘోర ఓటమిని చూస్తున్నారు. మీ పార్టీలోని మీ వైసీపీ నాయకులే మీరు ఓడిపోతారని పందాలు కాస్తున్నారు. ఇది పెనుకొండలో మీ పరిస్థితి మీరా పవన్ కళ్యాణ్ ని పిఠాపురంలో ఓడిపోతారు అంటున్నది రాష్ట్ర రాష్ట్రమే కాదు.. దేశం మొత్తం చూస్తున్న నియోజకవర్గం పిఠాపురం ఐక్య రాజ్య సమితి ఆహ్వానించిన వ్యక్తి గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. 4న చూద్దాం ఎవరు గెలుస్తారో ఎవరు ఎక్కడెక్కడ వెళ్తారన్నది తెలుస్తుందని కుమార్ తెలిపారు. సేవా కార్యక్రమాలలో పవన్ కళ్యాణ్ చేసిన సేవలు చేసి మీరు కూడా తరించాలని చనిపోయిన రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన గొప్ప మహనీయుడు అని పవన్ కళ్యాణ్ సేవలు గురించి కొనియాడారు.

పాఠ్యపుస్తకాలు పరిశీలించిన విద్యాశాఖ అధికారి



విశాలాంధ్ర-పెనుకొండ: మండల కేంద్రానికి 9,002 పాఠ్యపుస్తకాలు మంగళవారం సరఫరా చేయబడ్డాయి. స్టాక్ పాయింట్‌ను పెనుకొండ డివిజన్ ఉపవిద్యా శాఖాధికారి సి. రంగస్వామి గురువారం సందర్శించి స్టాక్ వివరాలు పరిశీలించారు. మండల విద్యాశాఖాధికారి సుధాకర్ పర్యవేక్షణలో వచ్చిన పాఠ్యపుస్తకాలు పాఠశాలల వారిగా వేరు చేయడం జరిగింది.కార్యక్రమంలో పెనుకొండ మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీజీ వ్యాక్సి నేషన్ పరిశీలన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు బీసీజీ వాక్సినేషన్ గురుంచి డిప్యూటీ డియ్యం అండ్ హెచ్ ఓ డాక్టర్ నివేదిత గురువారం పెనుకొండ లో 3,4 సచివాలయం లో ఆకస్మిక తనిఖీ చేసినారు క్షయ వ్యాధి రాకుండా ముందుగా ఈ వాక్సిన్ వేసుకోవాలని సూచించారు. ఇందులో పెనుకొండ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖాద్రీశునికి చింత పూలఉత్సవం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో వెలిసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చింతపూల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో మధ్య స్వామి వారి దర్శనం కోసం పరువు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి ఉత్సవాన్ని దర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వెండిదండి శ్రీనివాసరెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని మల్లాపల్లికి చెందిన వివాహిత మహిళ (35) పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నంనకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి వుండగా వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ నిమ్మల

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణానికి చెందిన మేదర చలపతి అనే వ్యక్తి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్ప వారి ఇంటి వద్దకు వెళ్లి మేదర చలపతి మృతి దేహానికి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. మాజీ ఎంపీ నిమ్మలతో పాటు వార్డు సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 9న సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-అగళి: జూన్ 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాల్లో 134 ఎమ్మెల్యే సీట్ల తో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని, మరోసారి జగన్మోహన్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని మడకశిర ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్ప ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ గంటా నాగరాజు స్వగృహంలో గురువారం సత్యనారాయణ స్వామి పూజా వేడుకలకు ఆయన హాజరయ్యారు.తనకు 2 వేల ఓట్ల మెజార్టీ రానుందని, 134 ఎమ్మెల్యే సీట్లు గెలుపొందడం ఖాయమని ఈర లక్కప్ప ఆశాభావం వ్యక్తం చేశారు.

26న ఉచిత వైద్య శిబిరం.. డా.అరిగెల గణేష్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్‌లోని అరిగెల పోతన్న హాస్పిటల్ లో ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం 9 నుండి 1 గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డా.అరిగెల గణేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం అవిష్ హాస్పిటల్ నిర్వహణలో జరుగుతున్నదని తెలిపారు. కాలల్లో సిరల వాపు వ్యాధి (వెరీ కోష్ వెయిన్స్), కీళ్ల నొప్పికి దీర్ఘకాలిక ఉపశమనం (జి ఏ ఈ) మోకాలి నొప్పులకు కూడా మెరుగైన వైద్య చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. మరింత సమాచారం, ఉచిత అపాయింట్మెంట్ కొరకు కొరకు సెల్ నెంబర్ 99895 27715 ఫోన్ చేసి సంప్రదించారని తెలిపారు.

అన్నమయ్య జీవిత చరిత్ర అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర-ధర్మవరం: అన్నమయ్య జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని శ్రీలలితా నాట్య కళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీలు తెలిపారు. ఈ సందర్భంగా వారుఅన్నమాచార్య జయంతి వేడుకలను బ్రాహ్మణ వీధిలోని శ్రీలలితా నాట్య కళా నికేతన్ కార్యాలయంలో నగర సంకీర్తనలు చేసుకుంటూ 60 మంది నాట్యం నేర్చుకున్న విద్యార్థులతో ఊరేగింపుగా శ్రీచెన్నకేశవస్వామి దేవాలయం చేరుకున్నారు. అక్కడున్న అన్నమయ్య విగ్రహానికి జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. డ్యాన్స్ గురువుబాబు బాలాజీ, కమలా బాలాజీలు మాట్లాడుతూ అన్నమాచార్యులు నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదర్శప్రాయులు అయ్యారని, వారి సంకీర్తనలునలుమూలల వ్యాపించి, మంచిమార్గదర్శకకు ఎంతో కీలక పాత్ర వహించాయని తెలిపారు. వేసవిలో సమ్మర్ క్యాంపులో నాట్యం నేర్చుకుంటున్న 60 మంది విద్యార్థినీలచే అన్నమయ్య సంకీర్తనలతో పాటు భరతనాట్యం, కూచిపూడి, కోలాటం ప్రదర్శించిన వైనం అందరిని ముగ్ధుల్ని చేసింది. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ రమణ దంపతులు, విద్యార్థుల తల్లిదండ్రులు, భక్తాదులు పాల్గొన్నారు.

రోగులకు సేవ చేయడం దైవసేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సేవ చేయడం దైవ సేవ అవుతుందని శ్రీసత్యసాయి భజన మందిరం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు దాదాపు 250 మందికి పాలు, బ్రెడ్డులు, బిస్కెట్లను వైద్యులు, సిస్టర్ లో చేతుల మీదుగా పంపిణీ చేశారు. దాతగా (సాయిసేవలో) పట్టణంలోని పిఆర్టి వీధికి చెందిన సత్యనారాయణకు భజన మందిరం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీసత్యసాయి భజన మందిరం వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రతిఒక్కరూ సేవాదాన గుణం అలవర్చుకుంటే పేదరికం కొంతవరకు నియంత్రించే అవకాశముందన్నారు.

కన్నుల పండువగా సంగమేశ్వరుని రథోత్సవం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే బుక్కపట్నం రోడ్డు నందు ఉన్న సంగమేశ్వరుని ఆలయం వద్ద రథోత్సవ వేడుకలను కన్నుల పండువగా గురువారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత వారం రోజుల నుండి వివిధ రూపాల్లో సంగమేశ్వరునికి పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. వారి ఇంటి వద్ద నుండి పార్వతి పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాన్ని జెండా అని భక్తుల ఆధ్వర్యంలో ఆలయం వద్దకు తీసుకొచ్చారు. ఈ ఉత్సవ విగ్రహాలని రథంపై ప్రతిష్ఠించి మధ్యాహ్నం 12 గంటలకు రథోత్సవాన్ని వేలాది మంది భక్తుల నడుమ నిర్వహించారు. ఈ ప్రాంతమంతా భక్తుల సందడితో కిక్కిరిసింది. సాయంత్రం 5 గంటలకు మడుగు తేరుని లాగారు. రథోత్సవం సందర్భంగా భక్తులకు మజ్జిగ, నీళ్ల పాకెట్లని, జూసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మనోహర్, నటరాజు, పని, మాజీ సర్పంచ్ హరినాథ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి విజయం కొరకు హెూమాల

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకం మధుసూదన్‌రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: సార్వత్రిక ఎన్నికలు..2024లో రాష్ట్ర ఓటర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. జూన్ 4వ వెలువడే ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవాలని కోరుతూ జనసేన పార్టీ కార్యాలయంలో చిలకం మధుసూదన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఐదు రోజులు పాటు రాజా శ్యామల యాగం, శత చండీ హెూమం, సుదర్శన హెూమం, గణపతి హెూమం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా మొదటిరోజు గురువారం హెూమాన్ని నిర్వహించారు.5వ రోజున పూర్ణ ఫల పూర్ణాహుతి అనే కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ హెూమాలు ప్రతిరోజు మూడు గంటల పాటు అర్చకుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుల మృతికి నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ : స్థానిక దర్గాపేటకు చెందిన రిటైర్డ్ టీచర్ సయ్యద్ సైఫుల్లా అకస్మాత్తుగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత వారి ఇంటికి వెళ్లి భౌతికకాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె వెంట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.